


## ఖైరతాబాద్ వినాయకుడి దర్శనానికి

# లక్షల్లో భక్తులు..

-ఇక ఒక్కరోజే దర్శనం కావడంతో శనివారం భారీగా భక్తుల రాక


-సోమవారం దర్శనం లేదని ప్రకటించిన నిర్వాహకులు

-మద్యాహ్నాం ఒకటిన్నర గంటలలోపే నిమజ్జనానికి ఏర్పాట్లు

-నిమజ్జనానికి సన్నద్ధంగా ఉన్నామని ప్రకటించిన నగర పోలీస్ కమిషనర్



**పంజగుట్ట, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):** ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనానికి రోజులు దగ్గరపడుతున్న కొద్దీ భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిపోతోంది. ఇక్కడ వాతావరణం గమనిస్తే ప్రముఖ పుణ్యక్షేత్రం వద్ద హడావుడి, భక్తుల కోలాహలం ఎలా ఉంటుందో అలా కనిపించింది. ఉత్సవాల ఏడవరోజే మూడు లక్షల మందికిపైగా భక్తులు దర్శించుకుననట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. శనివారం అర్ధరాత్రి వరకు, ఆదివారం మాత్రమే దర్శనానికి అనుమతి ఇస్తామని నిర్వాహకులు, పోలీసులు ఇప్పటికే ప్రకటించారు. సోమవారం భక్తులకు దర్శనం ఉండదని తెలిపారు. వీకెండ్ కావడం, రేపు ఒక్కరోజు మాత్రమే దర్శనానికి అనుమతి ఉండడంతో శనివారం భక్తులు దర్శనానికి పోటెత్తారు. శనివారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో భక్తులు ఖైరతాబాద్ గణనాధున్ని దర్శించుకున్నారు. లక్షలాదిగా భక్తులు తరలిరావడంతో ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఖైరతాబాద్, లక్డీకపూల్ బస్టాండ్‌లు, మెట్రో స్టేషన్‌ల వద్ద జనసందోహంతో కిటకిటలాడిపోయింది. శనివారం శ్రీ సప్తముఖ మహా శక్తి గణపతి రూపంలో బడా గణేషుడి దర్శనం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఖైరతాబాద్‌లో గణేష్ ఉత్సవాలు మొదలై 70 సంవత్సరాలు అవుతుండగా, 70 అడుగుల గణేష్ విగ్రహం చూపరులను భక్తిరసంలో ముంచెత్తుతూ మరలా మరలా దర్శించుకునేలా చేస్తుందని పలువురు భక్తులు వ్యాఖ్యానించారు. ఆదివారం ఎక్కువ మంది భక్తులు వస్తారని ఊహించిన నిర్వాహకులు ఖైరతాబాద్ రైల్వే ట్రాక్, ఐమాక్స్, లక్డీకపూల్ నుంచి గణేష్‌ను దర్శించుకునేలా మరిన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు క్యూలైన్‌లలో ఎక్కువ సమయం ఉండకుండా త్వరితగతిన దర్శనం అయ్యేలా నిర్వాహకులు అధికారులతో సమన్వయం చేసుకోనున్నారు. సిటీ నుండి 15 వేల మంది బయట నుండి 10 వేలమంది పోలీసు ఫోర్స్‌ను గణపతి నిమజ్జనానికి రప్పించామని ఇప్పటికే నగర పోలీసు కమీషనర్ సివి ఆనంద్ ప్రకటించారు. ప్రశాంతంగా నిమజ్జనానికి ప్రజలందరూ సహకరించాలని, 40 గంటల పాటు ఏకధాటిగా పోలీసులు తమ విధులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.



హైదరాబాద్ వార్త

## బాలాపూర్ గణనాథుడిని సందర్శించిన డిజిపి



బాలాపూర్ గణేషునికి పూజలు చేస్తున్న డిజిపి జితేందర్, జిహెచ్ఎంసి కమీషనర్ ఆమ్రపాలి, పోలీస్ కమీషనర్లు సివి ఆనంద్, సుధీర్‌బాబు తదితరులు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, లడ్డూ వేలం పాటల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ, విదేశాల్లో సైతం ప్రఖ్యాతి గాంచిన బాలాపూర్ గణనాథుడిని శనివారం తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) కమీషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సివి ఆనంద్, రాచకొండ పోలీస్ కమీషనర్ జి.సుధీర్ బాబు, అడిషనల్ కమీషనర్ (ట్రాఫిక్) పి.విశ్వప్రసాద్ తదితరులతో కూడిన బృందం బాలాపూర్ గ్రామానికి విచ్చేసి అయోధ్య బాలరాముని మందిరం తరహాలో ఏర్పాటు చేసిన మండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గణష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితు లు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గణనాథుడిని సందర్శించిన డిజిపి, కమీషనర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఉత్సవ సమితి తరపున వారిని శాలువాలతో సన్మానించి బాలాపూర్ గణేష్ మినీ లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం జోన్ డిసిపి సునీతారెడ్డి, ఎసిపి లక్ష్మీకాంత్‌రెడ్డి, బాలాపూర్ ఇన్స్‌పెక్టర్ భూపతి, పలువురు పోలీసు, జిహెచ్ఎంసి అధికారులు, తదితరు లతో పాటు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, పలువురు కార్పొరేటర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**శోభాయాత్ర సాగే రహదారులను పరిశీలించిన డిపిజి**

బాలాపూర్ గణేషుని సందర్శించిన అనంతరం డిజిపి జితేందర్ పోలీసు, జిహెచ్ఎంసి అధికారుల బృందంతో కలిసి శోభాయాత్ర జరిగే రహదారులను పరిశీలించారు. సామూహిక గణేష్ నిమజ్జనోత్సవం రోజు బాలాపూర్ గణనాథుడు తరలి వెళ్ళే ప్రాంతాలను ఆయన పరిశీలించారు.

## భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు : జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** ఈనెల 17న జరిగే గణేష్ నిమజ్జనం కొరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి తెలిపారు. గణేష్ నిమ్జనానికి తీసుకువెళ్లే శోభాయాత్ర నుంచి నిమజ్జనం చేసే ప్రదేశం వరకు ఎవరికీ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. రహదారి పొడవునా రోడ్డు మరమ్మత్తులు, స్ట్రీట్ లైట్, ట్రీ ట్యూనింగ్ చర్యలు చేపట్టేందుకు పోలీసు, డిప్యూటీ కమిషనర్లు విద్యుత్ సిబ్బంది, యుబిడి ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇంజినీర్లు కమిటీగా ఏర్పడి మండపం నిర్వాహకులు సూచన మేరకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకున్నారని తెలిపారు. జిహెచ్ఎంసి వ్యాప్తంగా 73పాండ్స్ (కొలనుల)ఏర్పాటు చేసి భక్తులకు అందుబాటులోకి తేవడం జరిగిందని అందులో 27బేబీపాండ్స్, 24పోర్టబుల్ ,22 ఎస్కలేటర్ పాండ్స్ ఏర్పాటు చేయడం జరిగిదన్నారు. ఆయా ప్రాంతాల్లో విద్యుత్, తాగునీరు, శానిటేషన్ ,24గంటలపాటు ఉంచేలా చర్యలు తీసుకున్నామన్నారు. అవసరమైన క్రేన్స్‌సిద్ధంగా ఉన్నాయయని 73 పాండ్స్‌తోపాటు 5పెద్దచెరువుల వద్ద కూడా నిమజ్జనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సరూర్‌నగర్ పెద్దచెర్వు, జీడిమెట్ల ఫాక్స్‌సాగర్, బహదూర్‌పురా మిరాలం చెర్వు, కాప్రా ఊర చెరువులో కూడా నిమజ్జనం ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. ఈనేపథ్యంలో ప్రత్యేకంగా గణేష్ నిమజ్జనానికి 172రోడ్డు పనులు, 36ట్రాన్స్‌పోర్టు , 140 స్టాటిక్‌క్రేన్, 295మొబైల్ క్రేన్ 160 గణేష్ యాక్షన్ టీమ్స్, 102 మిని టిప్పర్స్, 125 జేసీబిలు, ఎంగ్జేడ్ 308, మొబైల్ టాయిలెట్స్, తాత్కాలిక స్ట్రీట్‌లైట్ల్‌ను ఏర్పాటు చేసినట్లు అవసరమైన చోట అన్నపూర్ణ భోజనకేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు.

# అంతర్రాష్ట్ర రియాల్టర్ల ఆరాటం..చెరువుతో చెలగాటం..!

-నీరునిలిచిన ప్రాంతంలో నిర్మాణాలేమిటి

- మూడేళ్లనాటి చెరువుతో నేడు పోలికేదీ


-నీటికి అడ్డంగా బండ్‌కట్టి బలిచేసిందెవరు?

-బఫర్‌లో 30అడుగుల ఎత్తు మట్టెందుకు

-18ఎకరాల భూమిని ఎవరెత్తుకెళ్లినట్లు

-ఇరిగేషన్‌వారి లీలలు ఇంతింతకాదయా.!

## గొలుసుకట్టు చెరువుల గోస-7




మూడేళ్ల క్రితం వరకు నిండా నీటితో విస్తరించిన చెరువు (గూగుల్ ఫోటో)



చెరువుకు అడ్డంగా బండ్ కట్టి నీటిని నిలువరించిన దృశ్యం

**సైబరాబాద్ ప్రతినిధి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త** మూడేళ్ల క్రితం వరకు నిండ నీటితో కళకళలాడుతూ ముచ్చటగా కనిపించిన ఆ చెరువుపై ఒక అంతర్రాష్ట రియలెస్టేట్ సంస్థ కన్నుపడింది.. బెంగళూరు కేంద్రంగా ఉన్న ఆ సంస్థ స్థానికంగావుండే మరో బడా నిర్మాణ సంస్థతో జతకట్టి చెరువును మింగేందుకు స్కెచ్ వేసింది.. గత ప్రభుత్వ పెద్దల చలువతో సుందరీకరణ పేరిట చెరువును దక్కించుకొని ఇష్టానుసారంగా చెలరేగిపోయింది.. వానాకాలంలో దాదాపు 20 అడుగుల లోతువరకు నీరుండే చోటనే చెరువుకు అడ్డంగా బండ్‌కట్టి ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లను కాంక్రీట్ మయం చేసింది.. పిల్లి గుడ్డైతే ఎలుక ఎకసెక్కాలాడినట్లుగా ప్రభుత్వ సంస్థలన్నీ కల్లుమూసుకోగా చెరువు చరిత్రనే లేకుండా చేస్తోంది.. 98ఎకరాల్లో ఉండాల్సిన చెరువు 80 ఎకరాలు కూడా లెక్కకురాని దుస్థితిలో మిగతా చెరువును ఎవరెత్తుకెళ్లారన్నది లెక్క తేలాల్సివుంది..

**నీరు పల్లమెరుగు..**

పదేళ్ల క్రితం హెచ్ఎండిఎ పరిధిలోని చెరువులన్నింటినీ సర్వేచేసి ఫెన్సింగ్ వేయడంతోపాటు ఆన్‌లైన్‌లో పెడుతామన్న అధికారులు ఆ బాధ్యతను ప్రైవేటు సంస్థకు అప్పగించి పత్తాలేకుండా పోగా ప్రేమావతిపేట పెద్ద చెరువు శిఖం స్థలాన్ని రెండు 'రియల్' గద్దలు తన్నుకుపోతున్నాయి. మూడేళ్ల క్రితం వరకు ఉన్న ఉపగ్రహ చిత్రానికి, ప్రస్తుతం చెరువునీటిలో మట్టిపోసిన అనంతరం మారిన పరిస్థితికి పోలికే లేకుండా పోయింది. అప్పట్లో నీరు నిలిచిన ప్రాంతంలోనే ఇప్పుడు నిర్మాణాలు ఎలావస్తున్నాయన్న విషయమై అధికారులు నిజం చెప్పలేకపోతున్నారు. నిర్మాణ సంస్థలు చెరువును దత్తు తీసుకొని సుందరీకరణ పేరుతో చెరువుకు బండ్ నిర్మించి అక్కడినుంచి బఫర్‌జోన్ అని చెప్పుకుంటున్నాయి. ప్రస్తుతం బండ్‌కు అతి సమీపంలో చెరువులోవున్న కరెంటు పోల్స్ తీగల దగ్గరకు మునిగివున్న పరిస్థితి చూస్తే బండ్ నిర్మించిన స్థలంలో కనీసం 20 అడుగుల లోతుకు మట్టి నింపి ఆపై బండ్ ఏర్పాటుచేసినట్లు స్పష్టమవుతుంది. దీంతో పల్లానికి ప్రవహించాల్సిన నీరు బండ్ కారణంగా అక్కడికే ఆగిపోయింది.

**బఫర్‌జోన్‌ను బలిచేశారు..**

లక్షలాది క్యూబిక్‌మీటర్ల మట్టిని బఫర్‌జోన్‌లో నింపడంతో అధికారులు చెబుతున్న బఫర్‌జోన్ ప్రాంతంలోనే 30 అడుగులకు పైగా మట్టి పేరుకుపోయింది. బఫర్‌జోన్‌ను పార్కుకోసం చూపించుకోవచ్చన్న వెసులుబాటు ఉన్నా బఫర్‌జోన్‌లో అంతపెద్ద ఎత్తున మట్టిని నింపి కాంక్రీట్‌మయం చేయడం నిబంధనలకు పూర్తి విరుద్ధం. ప్రస్తుతం బఫర్‌జోన్ పక్కన నిర్మాణాలకోసమంటూ 30 అడుగులు తోడినా పుట్టింగులు నిలబడని పరిస్థితి చూస్తే అసలు బఫర్‌జోన్ ఎక్కడవుందో ఏమేరకు చెరువును పూడ్చారో అన్నది బయటపడింది.

**గుట్టల్లో ఎఫ్‌టిఎల్ గుట్టేంటి..?**

ఇరిగేషన్‌శాఖ అధికారులు చెబుతున్న ప్రకారం చెరువుకు పడమరవైపు ఉన్న అటవీప్రాంతంలో పదెకరాల ఎఫ్‌టిఎల్ భూమి ఉన్నదట. ఆప్రాంతమంతా ఎత్తయిన గుట్టలతో కూడుకున్నది కావడంతో చెరువులోకి ఎంత నీరు వచ్చినా కొన్ని మీటర్లలో తప్ప ఎకరాల్లో మునిగే అవకాశమే లేదు. ప్రస్తుతం నిర్మాణాలు జరుగుతున్న తూర్పువైపే నీరు విస్తరించే అవకాశముండగా దాన్ని ఎఫ్‌టిఎల్ పరిధినుంచి తప్పించి పదెకరాల గుట్టలను ఎఫ్‌టిఎల్‌లో చేర్చడం వింతగావుంది. గత 15 సంవత్సరాల నుంచి ఉన్న గూగుల్ మ్యాపుల్లో కూడా చెరువు తూర్పువైపు ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలోనే నీరు నిలిచింది తప్ప అధికారులు చెబుతున్న పదెకరాల్లో నీటి జాడేలేదు. తూర్పువైపుకు ప్రస్తుతమున్న బండ్‌ను తామే కట్టామని ఇరిగేషన్ ఎఇఇ చెప్పినా అసలు అధికారులు ఎప్పుడూ చెరువు వద్దకు వచ్చి సర్వే చేయలేదని, హద్దుగా ఒక్క దిమ్మెకూడా కట్టనివారు కోట్లాదిరూపాయల ఖర్చుతో బండ్ ఎలా కడతారని స్థానికులు ప్రశ్నిసు_న్నారు. ఈవిషయమై మరోమారు వివరణ కోరేందుకు ప్రయత్నించగా సదరు అధికారి సమాధానమివ్వడంలేదు. దీంతో ప్రేమావతిపేట పెద్దచెరువు ఎఫ్‌టిఎల్ మ్యాప్ నిర్ధారణలో ఏదో జరిగిందన్న అనుమానాలు బలపడుతున్నాయి.

## పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు



సమావేశంలో పాల్గొన్న సౌత్ జోన్ డిసిపి స్నేహ మెహ్రా,సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి కాంతి లాల్ సుభాష్

**చార్మినార్,సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** గణేష్ నిమజ్జనం సందర్భంగా పాతబస్తీలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని దక్షిణ మండలం డిసిపి స్నేహ మెహ్రా అన్నారు. పాతబస్తీ ఫలక్‌నుమా ఏసిపి కార్యాలయంలో శనివారం గణేష్ నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దక్షిణ మండలం డిసిపి స్నేహ మెహ్రా,సౌత్ ఈస్ట్ డిసిపి కాంతి కాల్ సుభాష్,దక్షిణ మండలం అడిషనల్ డిసిపి షేక్ జహంగీర్‌లు పాల్గొన్నారు. దక్షిణ మండలం పరిధిలోని 12 పోలీస్ స్టేషన్లు,సౌత్ ఈస్ట్ జోన్ పరిధిలోని 10 పోలీస్ స్టేషన్‌లకు చెందిన ఇన్‌స్పెక్టర్లుతో కలిసి ఈ నెల 17వ తేదీన జరగనున్న శ్రీ గణేష్ నిమజ్జనం శోభాయాత్ర బందోబస్తు,ఏర్పాట్లు గురించి సమావేశామయ్యారు. ఈ సమావేశంలో ఫలక్‌నుమా ఏసిపి ఎన్.లక్ష్మీ నారాయణ రాజు,చార్మినార్ ఏసిపి పి.చంద్రశేఖర్,మీర్‌చౌక్ ఏసిపి వెంకటేశ్వరరావు,ఛత్రినాక ఏసిపి సిహెచ్ చంద్రశేఖర్‌తో పాటు ఇరవై రెండు పోలీస్ స్టేషన్లకు చెందిన సిఐలు పాల్గొన్నారు. కాగా ఛత్రినాక డివిజన్ పరిధిలో 858,ఫలక్‌నుమా డివిజన్ పరిధిలో 176,మీర్‌చౌక్ డివిజన్ పరిధిలో 93,చార్మినార్ డివిజన్ పరిధిలో 318 శ్రీ వినాయక విగ్రహాలను మండపాల నిర్వాహకులు ఏర్పాటు చేశారు. దక్షిణ మండలం పరిధిలోని 12 పోలీస్ స్టేషన్ల పరిధులలో 1445 గణేష్ విగ్రహాలకు మండపాల నిర్వాహకులు పోలీసుల అనుమతి పొంది ప్రతిష్టించారు.

## ఊహలకు జీవకళ స్పందన చిత్రాలు

**- ప్రముఖ సినీనటుడు, మాజీ ఎంపి మురళీమోహన్**



స్పందనకు జయశ్రీ స్మారక చిత్రకళా పురస్కారాలు ప్రదానం చేస్తున్న మురళీమోహన్, రాజశేఖర్‌రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరావు తదితర అతిథులు

**రవీంద్రభారతి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** అద్భుత ఊహలకు జీవకళను జోడించి చిత్రించే ప్రతిభగల చిత్రకారిణి స్పందన అని ప్రముఖ సినీనటుడు, నిర్మాత, మాజీ ఎంపి ఎం.మురళీమోహన్ అన్నారు. ఎన్నో విభాగాల్లో ఆమె గీసిన చిత్రాలు చూపరులకు అందులోని అర్థం పరమార్థాన్ని కళ్లకుకట్టి చైతన్యపరుస్తాయని, ఆమె కుంచె నుండి అద్భుత చిత్రాలు జాలువాలాలని ఆకాంక్షిస్తూ స్పందనను ఎంతగానో అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో లయన్ డా. చిల్లా రాజశేఖర్‌రెడ్డి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీనటుడు, నిర్మాత, మాజీ ఎంపి ఎం.మురళీమోహన్ విశిష్ట అతిథులు లంక లక్ష్మీనారాయణ, డా. రామరాజు శ్రీనివాసరావు, వి.వెంకటరావు, జె.సుధాకర్, కె.మృదుల, జివిఆర్ సంస్థ అధ్యక్షుడు గుదిబండి వెంకటరెడ్డి తదితరులతో కలిసి ప్రముఖ చిత్రకారిణి హైదరాబాద్‌కు చెందిన స్పందన వాసిరెడ్డిని ఘనంగా సన్మానించి అనుపోజు జయశ్రీ స్మారక చిత్రకళా పురస్కారం ప్రదానం చేసి శుభాభినందనలు తెలిపారు. సభకుముందు నాట్యగురు అర్చన, ఆమె శిష్యులు ఆద్య, వైష్ణవిల కూచిపూడి నృత్యప్రదర్శన ఆహుతులను ఎంతగానో అలరించి అబ్బురపరిచింది.

## గణేష్ నిమజ్జన ఊరేగింపులో పాములతో చెలగాటం

**తార్నాక, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** భక్తి శ్రద్దలతో వేడులు జరుపుకోవలసిన గణేష్ నిమజ్జన ఊరేగింపులో గణేష్ మండప నిర్వాహకులు కొండచిలువతో విన్యాసాలు చేయించాడు. దీంతో విషయం తెలుసుకున్న లాలాగూడ పోలీసులు సదరు నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. అనంతరం పామును ఫారెస్ట్ అధికారులు వచ్చి తీసుకెళ్లారు. వివరాలిలా ఉన్నాయి. తార్నాక విజయపురి కాలనీలో ఆశీష్‌పురి అనే వ్యక్తి ప్రతిష్టించిన గణనాధుడి ఊరేగింపు శుక్రవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ప్రజలను ఆకట్టుకునేందుకు వింత పోకడాలకు పోయి అఘోరా వేషాధరణ ఉన్న కొందరిని తీసుకొచ్చి పాము (కొండచిలువ)తో విన్యాసాలు చేయించాడు. ప్రజల మధ్యలో ఈ విదంగా విషసర్పంతో విన్యాసాలు చేస్తున్న విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు పామును పట్టుకొని వెళ్లారు. దీంతో పాముతో విన్యాసాలు చేయించిన వ్యక్తిపై అదేవిధంగా నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. ఈ విషయంపై ఇన్స్‌పెక్టర్ కరుణాకర్ రెడ్డిని వివరణ కోరగా ఫారెస్ట్ అధికారులు తమకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని చెప్పారు.

## అపార్ట్‌మెంట్ నుంచి దూకి యువతి ఆత్మహత్య



రక్తపు మడుగులో సనాబేగం

**చిక్కడపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:** నగరంలో ఒక యువతి ఐదు అంతస్తుల అపార్ట్‌మెంట్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం తీవ్ర కలకలం రేపింది. చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌పరిధిలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్ఐ మౌనిక తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రామ్‌నగర్‌లోని హరినగర్ ప్రాంతానికి చెందిన ముజామిల్ బేగ్ కుమార్తె సనాబేగం(26)కు తోఫి రెహ్మాన్‌తో 2021లో పెద్దకుదిర్చిన విధంగా వివాహం జరిగింది. కాగా 2023లో పిల్లలు పుట్టడం లేదనే కారణంగా ఇరువురు కుటుంబ సభ్యులు విడాకులు తీసుకున్నారు. దీంతో నాటి నుంచి నేటి వరకు తల్లిదండ్రుల వద్దే సనాబేగం ఉంటోంది. కాగా శనివారం హరినగర్‌లో బ్యాంక్‌లో పని ఉందని చెప్పి వెళ్లిన ఆమె సమీపంలోనే ఉన్న గిరిశిఖర అపార్ట్‌మెంట్ వద్దకు వచ్చి ఏకంగా ఐదో అంతస్తుపై కి ఫోన్ మాట్లాడుకుంటూ వచ్చింది. అప్పటికే అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ వారించినా కూడా త్వరత్వరగా టెర్రస్‌పైకి ఎక్కి కిందకు దూకడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య, ఎస్ఐలు మౌనిక, నాగరాజు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీఆసుపత్రికి తరలించారు. యువతి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్న సురేష్‌రెడ్డి

**జీడిమెట్ల, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

సాయిబాబా నగర్ పాండు బస్తీలో నీటి కొరత అలాగే పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనులకు నీటి కొరత ఏర్పడుతుందని స్థానిక నాయకుల వినతి మేరకు నీటి సౌకర్యార్థం వెంటనే మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి తన సొంత నిధులతో బోర్ డ్రిల్ వేయించి బోర్ మోటార్‌ను అందించి శనివారం స్థానికులతో కలిసి బోర్ మోటార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ నావంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉంటానని అన్నారు. పార్టీలకు అతీతంగా మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం స్థానికులు గుడి కమిటీ సభ్యులు సురేష్‌రెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, బస్తీ వాసులు పాండుగౌడ్, కృష్ణ, తిరుపతి, ప్రభాకర్, లక్ష్మీ, శంకర్, కిషన్‌చారి, సుధాకర్, శ్రీశైలం, చాంద్‌బీ, గుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లను పునరుద్ధరించండి



.డీసీ సమ్మయ్యను కల్సి మరుగుదొడ్లను పునరుద్ధరించాలంటూ వినతి పత్రం అందిస్తున్న క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్.

**బేగంపేట సెప్టెంబరు 14,ప్రభాతవార్త**

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మవారి ఆలయం వెనుక వైపు ఉన్న పబ్లిక్ మరుగుదొడ్లను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చి వేసారని, వాటిని వెంటనే పునరుద్ధరించాలంటూ సికింద్రాబాద్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు,బీజేపీ నాయకులు జీహెచ్ఎంసీ బేగంపేట డీసీ సమ్మయ్య ను కల్సి వినతి పత్రం అందించి విజ్ఞప్తి చేసారు.అనంతరం వారు మాట్లాడుతూ క్లాత్ మార్కెట్ ప్రాంతంలో ఉన్న పబ్లిక్ టాయ్‌లెట్లను కూల్చివేయడం వల్ల ఈ ప్రాంతంలో వ్యాపారులకు ఇబ్బందిగా ఉంటుందని, వెంటనే పునరుద్ధరించేలా చూడాలని కోరారు.అనంతరం కూల్చిన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలంటూ మహంకాళీ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు చీరె సత్యనారాయణ,వజనాల దయానందరావు,ఆకుల ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టులకు కేంద్రం అండ : ఎంపీ ఈటెల

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 14 ప్రభావార్త :** దళిత జర్నలిస్టుల చైతన్య సభ ఈ నెల 27న జరిగే కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ దళిత జర్నలిస్టుల ఫోరం గ్రేటర్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేశ్ ఆధ్వర్యంలో శనివారం మల్కాగిరి పార్లమెంట్ ఎంపీ ఈటెల రాజేందర్‌లకు ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం నేతలు బండారు రాజు, డి.శివకుమార్, బాబురావ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథన్‌కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీగణేష్



ఏఐసీసీ ఇన్‌ఛార్జి విశ్వనాథన్ పెరుమాల్‌కు అభివృద్ధి నందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 14 ప్రభావార్త :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాల్ నియమితులై మొదటి సారిగా హైదరాబాద్‌కు విచ్చేసిన సందర్భంగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం



బోరబండ వినాయకరావునగర్ హనుమాన్ దేవాలయంలో దేవదాయ ధర్మదాయ శాఖ ట్రస్ట్ బోర్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఇన్స్‌పెక్టర్ మధుబాబు.

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**

బోరబండ వినాయకరావునగర్ హనుమాన్ దేవాలయం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం శుక్రవారం ఆలయ ప్రాంగణంలో దేవదాయ ధర్మదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ మధుబాబు సమక్షంలో జరిగింది. గత పాలక మండలి పదవి కాలం ముగియడంతో నూతన కమీటీ కోసం పోటీ ఉండగా శుక్రవారం ఏకగ్రీవంగా ట్రస్ట్ బోర్డు సభ్యులు ఎన్నికవ్వడంతో వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. సంవత్సరం పాటు వీళ్ళు పాలక మండలిలో కొనసాగుతారని తెలిపారు. పి.ఆనంద్‌కుమార్, ఎన్.సుధాకర్, వర్ధనారి శకుంతల, ఎస్.శ్రీనువాస్, కోటగళ్ళ సతీష్ కుమార్, కొర్వన్ మాలతిలు ప్రమాణ స్వీకారం చేశారు.తమకు పాలక మండలిలో అవకాశం కల్పించినందుకు జూబ్లిహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హజారుద్దీన్‌కు స్పోర్ట్స్ చైర్మన్ ఎమ్‌డి హస్సద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి జిఎకె కృష్ణ, క్లర్క్ సర్వేష్, బోరబండ కాంటెస్టెడ్ కార్పోరేటర్ షేక్ షరీఫ్,సీనియర్ నాయకులు ఎమ్‌డి గౌస్, మహేందర్ యాదవ్, జగదీష్ గౌడ్, అర్చకులు హేమకేశవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి దుస్తుల పంపిణీ

**మెహిదీపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**

పేదవారికి సహాయం చేయడంలోనే నిజమైన ఆనందం కలుగుతుందని జియాగూడ మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిత్ర కృష్ణ తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం మెహిదీపట్నం డివిజన్ పరిధిలో పనిచేస్తున్నటువంటి మున్సిపల్ సిబ్బందికి ఆయన దుస్తువులను అందజేసి మాట్లాడారు. మిత్ర అసోయేషన్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో పాటు పేదింటి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థులకు చేయూత నిస్తూ, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న అనేక మంది విద్యార్థులను ప్రోత్సహిస్తున్నానని తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మెహిదీపట్నం డివిజన్‌లో పనిచేస్తున్న సిబ్బందికి దుస్తువులను అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందిన ప్రతి ఒక్కరు పేద వారికి సహాయం చేస్తూ అండగా నిలవాలని కోరారు.

# ఘనంగా లంబోదరునికి పూజలు



గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



విఘ్నేశ్వర పూజల్లో పాల్గొన్న పట్నం సునీత మహేందర్‌రెడ్డి



లాల్‌బజార్ గణేష్‌ని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, చిత్రంలో సరిత తదితరులు



బోయిన్‌పల్లి చెక్‌పోస్టు విఘ్నేశ్వర మండపంలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్, పాండు యాదవ్ తదితరులు



వినాయకుడి పూజల్లో పాల్గొన్న శేషుకుమారి



ఎస్.ఎస్.కె.సమాజ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకున్ని పూజలు చేస్తున్న దృశ్యం



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్‌లో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, నాయకులు కుమార్ యాదవ్, దశరత్, రాజేష్‌బాబు, భాస్కర్,యాదేశ్,శివ తదితరులు.



గణనాధుడిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్



ఎయిర్‌పోర్ట్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద పూజలు చేస్తున్న అసోసియేషన్ సభ్యులు.



ఎస్‌పీరోడ్డు వీరహనుమాన్ ఆలయంలో పూజలందుకుంటున్న లంబోదరుడు.



ఆవుల మందలో వినాయకుని వద్ద పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి.



రెజిమెంటల్ బజార్‌లో ప్రతిష్ఠించిన గణేష్ మండపంలో పూజలు చేస్తున్న గ్రేటర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నందికంటి రవి,అల్లాడి గౌరి శంకర్



మోండా డివిజన్‌లో ప్రతిష్ఠించిన గణేష్ మండపంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు



వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని బాలవీర్ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో వినాయకుడ్నిహుస్సేనీ ఆలం ఇన్‌స్పెక్టర్ ఎస్.సురేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సమాజ్ చైర్మన్ అశోక్‌సింగ్ మురళీమోహన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



స్వామివివేకనందనగర్ బస్తీ కమిటీ ఆధ్వర్యంలో నెలకోల్పిన లంబోధరుడు



గణనాదుడిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, నాయకులు సాయిజన్ శేఖర్



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పాతనగర మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు

## తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్స్ అసోసియేషన్ కరపత్రం ఆవిష్కరణ

**తార్నాక, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**

సంక్షేమ హాస్టల్స్‌లో ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్స్ అసోసియేషన్ (టిఎస్ఎస్ఏ) వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ల మహేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు టిఎస్ఎస్ఏ ఆద్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని శనివారం ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట ఆవిష్కరించారు. సంక్షేమ హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరుతూ విధ్యార్థి యుద్ధ భేరి మహాసభ నవంబర్ 22న హనుమకొండ డా. బీఆర్‌అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహిస్తున్నట్లు కూరెళ్ల మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ విధ్యాయర్థుల మెస్ చార్జీలను రూ. 1500 నుంచి రూ. 4000 వేలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్‌ను ప్రభుత్వం విడుధల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలకు వెంటనే పూర్తి స్థాయి ప్రిన్సిపల్స్‌ను నియమించాలని కోరారు. గురుకులాలు, హాస్టల్స్‌లల్లో దీర్ఘ కాలికంగా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కోర్పోరేటర్ స్కూల్, కాలేజీలల్లో ప్రభుత్వ సీట్లను పెంచాలన్నారు. నిరుద్యోగ బృతిని వెంటనే విడుధల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈర్ల ప్రసాద్, రాష్ట్ర కోఆర్డినేటర్ క్యార సతీష్, ప్రధాన కార్యదర్శి రాట్లవత్ నారాయణ నాయక్, కోషాధికారి యనమల్ల ప్రవీన్, గ్రేటర్ వర్కింగ్ ప్రసిడెంట్ నిర్మల సతీష్, సంయుక్త కార్యదర్శి, బి.యగేష్, సభ్యులు జి.ఉదయ్ కుమార్, సిహెచ్.బాబు, ఈ శివ తధితరులు పాల్గొన్నారు.



ఆర్ట్స్ కాలేజ్ ఎదుట కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కూరెళ్ల మహేష్ కుమార్

## విభిన్నపాత్రల పోషణతోనే నటుడి ప్రతిభ ప్రస్ఫుటం : డా. కె.వి.రమణాచారి

**నాంపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** నటనకు చిరునామా, రారాజు, మణికిరీటమై చలనచిత్రాల్లో ఎన్నో విభిన్న పాత్రలను అలవోకగా నటించి ప్రతీపాత్రలో జీవించి, రాణించి ప్రశంసలందుకున్న ప్రముఖ నటుడు డా. అక్కినేని నాగేశ్వరరావు ప్రతిభ విశ్వవ్యాప్తమైందని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి. రమణాచారి అన్నారు. ఉత్తర భారతదేశం నుండి దక్షిణ భారతదేశం వరకు అందరు ప్రముఖుల పాత్రలను పోషించి మెప్పించారని, ఆయన భారతరత్నకు అర్హుడేనన్నారు. చాలా మందిలో జీవించినంతకాలం నటిస్తాను.... నటించిన తర్వాత కూడా జీవిస్తాను అనే ఆశ ఉంటుందని, ఆ ఆశను, ఆశయాన్ని నిజం చేసిన నటుడు నాగేశ్వరరావు ఒక్కరేనని స్పష్టం చేశారు. భగవంతుడి అవతారాలను ధరించి పాత్రోచితంగా అద్భుత నటనతో రాణించి ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థానం పొందిన ప్రముఖ నటుడు సుమన్, అక్కినేని పేరిట పురస్కారం అందుకుంటున్నందుకు అభివందనాలు, అభినందనలు తెలిపారు. నాగేశ్వరరావు కారణజన్ముడని డా. ఓలేటి పార్వతీశం అనగా .... అక్కినేనికి జయంతి లేదు, వర్ధంతి లేదు.... ఆయన కలకాలం నిలిచే చిరంజీవి అని డా. కె.వి.కృష్ణకుమారి అన్నారు. అధ్యక్షోపన్యాసంలో సారిపల్లి కొండలరావు గత 30 ఏళ్లుగా తెలుగునాట అక్కినేని నాటక కళాపరిషత్తు నిర్వహిస్తున్న నాటిక పోటీల గురించి, రంగస్థలరంగానికి, నటులకు, నాటక సంస్థలకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని సవివరపరిచారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో డా. అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్, యువకళావాహిని సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో డా. అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా నిర్వహిస్తున్న మూడురోజుల 30వ ఉభయ తెలుగు రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు 2024 ముగింపు, బహుమతి ప్రదానోత్సవ సభకు కళాపరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు డా. కె.వి.కృష్ణకుమారి, డా. ఓలేటి పార్వతీశం, డా. మహ్మద్‌రఫీ, లంక లక్ష్మీనారాయణ తదితరులతో కలిసి డా. సుమన్ తల్వార్‌ను ఘనంగా సత్కరించి డా. అక్కినేని నాగేశ్వరరావు అభినయ పురస్కారం ప్రదానం చేశారు. అనంతరం 3రోజులపాటు జరిగిన నాటిక పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు.




డా. అక్కినేని నాగేశ్వరరావు అభినయ పురస్కారంతో సుమన్‌ను సత్కరిస్తున్న రమణాచారి, సారిపల్లి కొండలరావు, ఓలేటి, లంక, మహ్మద్‌రఫీ తదితర అతిథులు

## హైదరాబాద్ రేసర్ అఖీల్ అలీభాయ్‌కి రెండో స్థానం

### ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్

**హైదరాబాద్, సెప్టెంబరు 17,ప్రభాతవార్త:**

ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ ఫార్ములా4 పోటీల్లో మూడో రౌండ్ తొలిరేసులో హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్‌కు చెందిన అఖిల్ అలీభాయ్ రన్నరప్‌గా నిలిచాడు. శనివారం మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో జరిగిన రేసులో దక్షిణాఫ్రికాకు చెందిన అఖిల్‌భాయ్ 27 నిమిషాల 02.059 సెకన్లతో రెండోస్థానం సాధించాడు. బెంగళూరు స్పీడ్‌స్టర్స్ డ్రైవర్ ,భారత్‌కు చెందిన జెడెన్ పరియాట్ 26 నిమిషాల 57.528 సెకన్లతో ఈరేసులో విజేతగా నిలిచాడు. అదేజట్టుకు చెందిన అభయ్ మోహన్ 27 నిమిషాల 20.546 సెకన్లతో మూడోస్థానం సాధించాడు. మరోవైపు ఇండియన్ రేసింగ్ లీగ్ (ఐఆర్ఎల్ (మూడో రౌండ్ తొలిరేసులో చెన్నై టర్బోరైడర్స్ డ్రైవర్ జోన్ లాంకాస్టర్ విజయం సాధించాడు. ఇంగ్లండ్‌కు చెందిన లాంకాస్టర్ 27నిమిషాల 11.213 సెకన్లలో అందరికంటే ముందుగా ముగించాడు. హోరాహోరిగా సాగిన పోటీల్లో పోల్ పొజిషన్ నుంచి రేసు ఆరంభించిన శ్రాచిరార్ బెంగాల్ టైగర్ రేసర్ , భారత్‌కు చెందిన రుహాన్ అల్వా ఫాస్టెస్ట్ ల్యాప్ టైమింగ్ నమోదు చేయడంతోపాటు చివరి వరకు అగ్రస్థానంలో దూసుకెళ్ళాడు. కానీ .తన కారు గేర్‌బాక్స్‌లో పంతో మూడోస్థానానికి పడిపోయాడు. చెక్ రిపబ్లిక్‌కు చెందిన గాబ్రియేలా జిల్కోవా 27 నిమిషాల 12.428 సెక్లతో రెండోస్థానం సాధించింది.




పోటీల్లో గెలుపొందిన విజేతలు

## అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు



సభలో ప్రసంగిస్తున్న కె.శ్రీనివాస్‌రెడ్డి

**సైఫాబాద్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త:**

అర్హులైన జర్నలిస్టులందరికి రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళ స్థలాలను పంపిణి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలను పంపిణి చేస్తామని ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ హిందీ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన హిందీ దివాస్ సందర్భంగా జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. మొదటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వమే జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను కేటాయించిందని, గతంలో ముఖ్యమంత్రులుగా ఉన్న కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, మర్రి చెన్నారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఇళ్ళ స్థలాలను కేటాయించారని, మరో 3 వేల మంది జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు రాలేదని, వారికి రెండు వేల ఎకరాల భూమిని కేటాయించేందుకు సిఎం హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గురు జర్నలిస్టుల స్మారకార్థం వారి పేరు మీద ముగ్గురు ముగ్గురు హిందీ సేవలకు ఘనంగా సత్కరించి, పురస్కారాలను అందజేశారు. ఈ సభలో కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలాచారి, టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌ఆలీ, అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఎన్ఎస్ కుమార్, ప్రముఖ పాత్రికేయులు నీరజ్‌కుమార్, శృతికాంత్‌భారతి, రాకా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రకుంట కట్టపై ఉన్న డబ్బాలు తొలగించాలని ఎమ్మెల్యేకు వినతి



హైదర్షాకోట్ ఎర్రకుంట సుందరీకరణ పనుల కోసం అక్కడున్న డబ్బాలు, షటర్లు తొలగించాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం ఇస్తున్న డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి.

**నార్సింగి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :**

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ ఎర్రకుంట చెరువు కట్టపై వెలిసిన డబ్బాలు, షటర్లు తొలగించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, వివిధ కాలనీ వాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎర్రకుంటను మినీ ట్యాంక్‌బండ్‌లా మార్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కుంటలోని పూడికను తీయించామని, ప్రహారీని నిర్మించామని పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్, అందమైన పూల మొక్కలు, మనస్సులను దోచుకునే వాటర్ పౌంటేన్‌లు వంటివి ఏర్పాటు చేస్తూ చెరువును సుందరంగా మారుస్తున్నామన్నారు. చెరువు కట్టపై వెలిసిన డబ్బాలు, షటర్లు తొలగిస్తే మరింత అందంగా చెరువును తీర్చిదిద్దేందుకు వీలు పడుతుందని, వాటిని తొలగించాలే అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరామని రాజేందర్‌రెడ్డి వివరించారు. ఇందుకు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ స్పందిస్తూ మంచి పని చేసేందుకు నావంతు పూర్తి సహకారం ఉంటుందని, చెరువు కట్టపై వెలిసిన డబ్బాలు, షటర్లు తొలగించాలని సంబంధిత కార్పోరేషన్ అధికారులకు ఆదేశిస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారని రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే స్పందన పట్ల రాజేందర్‌రెడ్డితో పాటు 16.వ,డివిజన్ ఇంచార్జి టింకురెడ్డి, హైదర్షాకోట్ గ్రామస్థులు, శాంతి నగర్ కాలనీ ఫేజ్-1,2,3,4, లక్ష్మీనగర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, యాదయ్య నగర్ కాలనీలకు చెందిన అధ్యక్షులు సంతోషంను వ్యక్తం చేశారు.

**IN THE COURT OF THE HON'BLE III ADDL. JCJ - CUM - III AMM, AT: MALKAJGIRI**
**O.S. No. 647 OF 2022**

**Between:**
**D. Ravindar** ...Plaintiff
**AND**
**Sandhani Hari Shankar** ...Defendant

To,
**Sandhani Hari Shankar,**
S/o. S. Narasimha,
Aged: 54 years, Occ: Business,
R/o. H.No. 9-84/155,
Pragathinagar, Dammaiguda,
Malkajgiri Mandal and District.
...Defendant

Sir,
Please take notice that Plaintiff has filed Recover of Money Suit and the Hon'ble Court has posted the above case to **26-09-2024** for your appearance you may appear either in person or by pleader on the said date before the said Court at 10:30 AM. And if you failed to appear the matter will be decided in your absence as per law.

**// BY ORDER OF THE COURT //**
Sd/- **M. ANAND KUMAR,**
Advocate,
R/o. H.No. 10-3-32/14 & 15,
Flat No. 105, Manju Mention,
East Marredpally,
Secunderabad.
**M.No. 9666988202**

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE-CUM- IV ADDL. METROPOLITAN MAGISTRATE: MEDCHAL MALKAJGIRI DISTRICT, UPPAL : AT : L.B.NAGAR**
**O.S. No. 564 of 2024**

**Between:-**
1. Sitamraju Prameela Devi, W/o. Late. Sitamraju Sridhar, Aged about 63 years, Occ: Housewife.
2. Sitamraju Sricharan, S/o. Late Sitamraju Sridhar Aged about 40 years, Occ: Pvt. Employee.
3. S. Siva Priya, D/o. Late Sitamraju Sridhar, W/o. Ananth Bukkaparnam Tirumala, Aged about 38 years, Occ: Pvt. Employee.
All are resident of Flat.No.311, Bhagya Enclave, Street No. 2, Sri Sai Narayana Colony, Jayapuri Colony Last Bus Stop, Fathullaguda, Nagole, Uppalhayat, K.V. Ranga Reddy District, Telangana State. **..Plaintiffs**

**And**
1. The Tahsildar, Uppal, Medchal-Malkajgiri District
2. All concerned **..Defendants**

To
All concerned **...Defendant No. 2.**

Please take notice that the above named Plaintiffs have filed a suit against the defendants to declare the plaintiffs are the legal heirs of the deceased Sitamraju Sridhar, S/o. Sitamraju Sankar Narayana who died intestate on 14-07-2023 by declaring them as the absolute owners and possessors of the Flat No. 311 in Third Floor, of "Bhagya Enclave" with plinth area of 1440 Sq. ft., (including common area and car parking area in cellar) together with undivided share of land admeasuring 59.77 Sq. Yds., or 50.00 Sq. Mts., out of the total land admeasuring 4817 Sq. Yds., or 4027.01 Sq. Mtrs., in Sy. No.4 situated at Ward No.12, Block No.1, Sri Sai Narayana Colony, Fathullguda, under G.H.M.C., L.B. Nagar Circle, Uppal Mandal, Medchal-Malkajgiri District, through a Regd. Sale Deed at Sub-Registrar Uppal, is bounded by: North: Duct & Flat No.312; South: Duct & Flat No.310; East: Corridor; West: Open to Sky.
If any person are persons are having objection or right, title, interest and claim whatsoever in and over the aforementioned property and the legal heirs of Sitamraju Sridhar, S/o. Sitamraju Sankar Narayana they may appear before the Hon'ble Court on 03/10/2024 at 10-30 A.M, if you fails to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absences as per law.

**BY ORDER OF THE HON'BLE COURT**
**DAMERA SATYANARAYANA,**
M.A., LL.M., PGDCFS.,
Advocate
H.No. 3-9-629/4. Plot No. 6, Road No. 1,
Pragathi Nagar, Mansoorabad,
L.B. Nagar, Hyderabad - 500068.
**Mobile: 92478 38789, 98482 21498.**
Counsel for Plaintiffs.

**IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD**
**A.S NO. 194 OF 2024**

**Between :**
M/s. Tirumala Tirupati Devasthanams ...Appellant
**AND**
**1.** To all Concerned
2. M/s. Indian Overseas Bank, 5-1-672/1, Bank St, Troop Bazaar, Koti, Hyderabad, Telangana 500001.
Rep by its Branch Manager. ....Respondents

To,
All Concerned,

**NOTICE**

The Appellant filed the above Appeal against the Judgment and Decree Dated 29.04.2024 passed in O.S. No.2052 of 2022 on the file of the Hon'ble XX Junior Civil Judge, City Civil Courts, Hyderabad. The above matter is posted on 04-10-2024 for any claims or objections from any concerned. Hence, if anybody is having claims or objections, they may be appear before the Hon'ble court on O4.10.2024 at 10:30 AM, either in person or through an advocate failing which the matter will be decided on merits. Hence, this notice.

**(BY ORDER OF THE COURT)**
**Sd/- B.RAJESHWAR REDDY**
**Advocate**
H.No.8-8-407/1/FF, 4th Floor,
Vishal Mega Mart Building,
Green Park Colony,
Karmanghat Main Road,
Hyderabad - 500079.
**Ph: 040-35970049:**
**+ 91-9848043262.**

